క్లుప్తంగా

పెద్దాపూర్ గురుకులంలో వైద్యశిబిరం



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య(ఆర్‌బీఎస్‌కే) వైద్య బృందం బుధవారం వైద్య శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థుల ఎత్తు,బరువులను చూసి,పలువురి రక్తనమునాలను సేకరించారు.ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని,అనారోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ రాధరాణి, ఫార్మాసిస్ట్ భార్గవి,ఏఎన్‌ఎం నిరోషా తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

ధర్మపురి: పట్టణంలోని బ్రాహ్మణ సంఘంలో నేడు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డీఎం అండ్ హెచ్‌వో శ్రీనివాస్ తెలిపారు. ధర్మపురితో పాటు మండలంలోని వివిద గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నందున ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులతో పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

గణేశుని మంటపాల వద్ద నిబంధనలు పాటించాలి



గణేశుని ప్రతిమను జియో ట్యాగింగ్ చేస్తున్న ఎస్సై రవికిరణ్

పెగడపల్లి: గణేశుడి మంటపాల వద్ద పోలీసులు సూచించిన నిబంధనలు విధిగా పాటించాలని ఎస్సై రవికిరణ్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణేశుడి ప్రతిమలను ప్రత్యేక పోర్టల్ ద్వారా జియోట్యాగింగ్ చేశారు. ఈ సందర్భంగాఎస్సై మాట్లాడుతూ రాత్రి సమయంలో మంటపాల వద్ద నిర్వాహకులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై సత్తయ్య, కానిస్టేబుల్ సంపత్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్, ఎస్సై

రాయికల్: పట్టణంలోని మైతాపూర్ రోడ్ వాగు వద్ద ఈనెల 16న వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, ఎస్సై అశోక్ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు.వీరి వెంట కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్‌గౌడ్, నాయకులు రాంమూర్తి పాల్గొన్నారు.

కొల్వాయిలో వినాయక నిమజ్జనం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయిలో బాల గణపతి మండలి వినాయకుడిని బాలురు బుధవారం నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యువతి, యువకులు, వారి తల్లితండ్రులు పిల్లలు నృత్యాలు చేస్తూ సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు. తుంగూర్‌లో వినాయకుడిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

విఘ్నేశ్వరుడి కృపతో సంపూర్ణ అభివృద్ధి

మల్లాపూర్: విఘ్నేశ్వరుడి కృపతో నియోజకవర్గంలో సంపూర్ణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. బుధవారం మల్లాపూర్ మండలంలోని ఒబులాపూర్, కొత్తదాం రాజుపల్లి గ్రామాలలో ఆయన పర్యాటించి పలు గణేష్ మండపాల వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



మెట్‌పల్లి: శ్రీరాంసేన వినాయకుని వద్ద మహిళల కుంకుమ పూజ



జగిత్యాలరూరల్: పొరండ్లలో కుంకుమపూజ

వినాయకునికి నైవేద్యాలు, పూజలు

జగిత్యాలరూరల్/రాయికల్/ఇబ్రహీంపట్నం/ మెట్‌పల్లి: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలోని గణనాథుని మండపంలో బుధవారం మహిళలు పెద్ద ఎత్తున కుంకుమపూజ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద బుధవారం కుంకుమ పూజలు అన్నదానాలు నిర్వహించారు. మండలంలోని ఆలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 51 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలో గోధూర్ యువశక్తి, కళాశక్తి వినాయక మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి సూర్యపేటకు చెందిన బంజారా మహిళలు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

మెట్‌పల్లి పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. పట్టణంలోని కళానగర్ శ్రీరాంసేన వినాయక మండపం వద్ద విశేష పూజలు జరుగుతున్నాయి. గోమాత,కుంకుమ పూజతో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు ఉదయం,రాత్రి భారీగా తరలివచ్చి పూజల్లో పాల్గొంటున్నారు. నిర్వాహకులు మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేశారు.

కెమెరా రూపంలో పర్యావరణ గణపతి

ధర్మపురి: ధర్మపురికి చెందిన వడ్లూరి రవీందర్ ఫొటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కెమెరా రూపంలో స్వచ్ఛమైన గోదావరి మట్టితో గణపతిని తయారు చేసి నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నాడు.



గోదూర్‌లో బంజారా మహిళల నృత్యం



ధర్మపురిలో కెమెరా రూపంలో గణపతి

జగిత్యాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

• జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: జగిత్యాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, నా జీవితం తెరిచిన పుస్తకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేయడం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మసీదులకు మంజూరైన రూ.48 లక్షల ఎస్టీఎఫ్ నిధులను మసీదు కమిటీ నాయకులకు అందజేశారు. నియోజకవర్గంలో 9 ఆలయాలకు సైతం రూ.10 లక్షల చొప్పున టీటీడీ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, రియాజ్‌ఖాన్, ముజీబ్ బాయ్ పాల్గొన్నారు.

కళాశాలను మరింత అభివృద్ధి చేస్తా

జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడారు. కళాశాల అటానమస్ పొందడానికి ఎంతో మంది కృషి చేశారని, దీని వల్ల భవిష్యత్‌లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, ప్రిన్సిపల్ రామకృష్ణ, సీపీడీసీ శ్రీలత, వార్డు కౌన్సిలర్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

అన్నదాతకు అండగా కాంగ్రెస్

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: రైతులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని 83 మంది లబ్ధిదారులకు బుధవారం కల్యాణలక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మన్నెగూడంలో సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్సు సెల్టర్ ప్రారంభించారు. రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు. కొంతమంది రైతులను అడ్డుపెట్టుకుని బీఆర్‌ఎస్ రాజకీయాలు చేస్తోందన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. రేషన్ కార్డులను త్వరలో ఇస్తామని, ఈనెల 17 నుంచి రాష్ట్రంలో ప్రజాపాలనకు శ్రీకారం చుడతామన్నారు.

మహిళలు వ్యాపారరంగాల్లో రాణించాలి

కథలాపూర్: మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వ్యాపారరంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మెనలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడర్ మిషన్, కోడి పిల్లల తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. 24 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఏపీఎం నరహరి, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు అల్లూరి దేవారెడ్డి ఉన్నారు.



చెక్కులతో లబ్ధిదారులు, విప్ ఆది శ్రీనివాస్

వినాయక మండపాల్లో ఎమ్మెల్యేపూజలు

కోరుట్ల రూరల్: వినాయక నవరాత్రోత్సవాల్లో మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని కల్లూర్‌లో వినాయక మండపాలను సందర్శించి పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణం పరిరక్షణకు మట్టి గణపతులే మేలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కోరుట్ల మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజేశ్, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉప సర్పంచ్ సంకె రాకేష్, వివిద సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజేశ్, కౌన్సిలర్ బట్టు సునీల్, నాయకులు పాల్గొన్నారు.



కల్లూర్ గణపతి మండపంలో ఎమ్మెల్యే పూజలు

గణపతి కల్యాణం..

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి మంగళవారం రాత్రి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు పాలెపు రామకృష్ణశర్మ, సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో లడ్డూలు చోరీ

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి నాలుగు వినాయక మండపాల్లో వినాయక విగ్రహాల వద్ద పెట్టిన లడ్డూలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఉదయం మండపం నిర్వాహకులు చూసేసరికి లడ్డూలు లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.

కలప స్వాధీనం

రాయికల్: పట్టణంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన కలపను రాయికల్ ఎఫ్ఆర్వో భూమేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మికంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా అనుమతి లేకుండా నడిపిస్తున్న మిషన్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

నాసిరకం తునికాకు సరఫరాపై ఫిర్యాదు

మెట్‌పల్లి: నాసిరకం తునికాకును సరఫరా చేస్తున్న సాబ్లే వాగ్రే, రాజ్ కమల్ బీడీ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీడీ కార్మిక సంఘం నాయకులు బుధవారం పట్టణంలోని కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు కంపెనీల్లో సుమారు 3వేల మంది మహిళలు బీడీలు చుడుతూ ఉపాధి పొందుతున్నారని, దీనివల్ల వచ్చే కూలీ తగ్గి కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తునికాకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ మౌలానా, సుతారి రాములు, ఉస్మాన్ తదితరులున్నారు.

నిమజ్జన వేడుకల్లో ప్రభుత్వ విప్



నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

ధర్మపురి: ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం మేళతాళాలు మంగలవాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో విప్ లక్ష్మణ్‌కుమార్‌తో పాటు నాయకులు ఎస్ దినేష్, వేముల రాజు, చిలుముల లక్ష్మన్, సీఐ రాంనర్సింహరెడ్డి, ఎస్సై మహేశ్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

పెగడపల్లి: మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన అంగల సంతోష్ అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం రూ. 1 లక్ష విలువైన ఎల్‌వోసీని బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అందజేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

కోరుట్ల/కోరుట్ల రూరల్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిషన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు పట్టుబడితే మొదటి సారి జరిమానా, రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. ఎంపీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్ల ద్వారా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.ట్రాక్టర్‌కు అన్ని రకాల అనుమతులు ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కొప్పుల ఈశ్వర్‌ను ప్రజలు ఎప్పుడో మరిచిపోయారు'

వెల్గటూర్ : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రజలు ఎప్పుడో మరిచారని, అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారని వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి అన్నారు. 9 నెలలుగా ఇంట్లో కూర్చొని ఈ రోజు ప్రభుత్వ హాస్పిటల్లో మందులు లేవని, గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో డెంగీ కేసులే లేవని ప్రభుత్వంపై విషప్రచారం చేయడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ వర్షాకాలం సీజన్‌లో జగిత్యాల జిల్లాలో 228 మెడికల్ క్యాంపులు నిర్వహించామని, హాస్పిటల్లో 13 వేల డెంగీ కిట్లు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జితేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ తిరుపతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బస్సు ట్రిప్పులు పెంచాలని డీఎంకు వినతి



వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

మల్లాపూర్: మండలంలోని వీవీరావుపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు ట్రిప్పులను పెంచాలని ఆయా గ్రామాల మహిళ సమాఖ్య సభ్యులు, నాయకులు అన్నారు. బుధవారం జగిత్యాలలో డీఎం సునీతకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వీవీరావుపేటకు అందించిన ఆర్టీసీ బస్సు ట్రిప్పులు సేవలు సరిపోక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు, వైద్య, కిరాణ, వ్యాపార లావాదేవిలకు వెళ్లే గ్రామస్తుల సౌకర్యార్థం బస్సు ట్రిప్పులు పెంచాలని కోరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు డీఎంకు ఫోన్ చేసి బస్సు టిప్పులు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు పడాల మానస, వీవోఏ బాలసాని సుమలత, మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాలటౌన్: నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో షెటర్లు నిర్మిస్తున్నా బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదు. భవనాల సెల్లార్లను పార్కింగ్ తదితర నాన్ కమర్షియల్ అవసరాలకు మాత్రమే వినియోగించాలన్న నిబంధనలు జగిత్యాల పట్టణంలో అమలు కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్యామ్యాలకు అలవాటుపడిన అధికారులు నిర్మాణాలను నియంత్రించకపోవడంతో భవన నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్లార్లలో నిర్మాణాలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్,జగిత్యాల నంబర్ : 9849905877

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

బల్వంతాపూర్ రోడ్డు పనులు ప్రారంభించాలి

• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: బల్వంతాపూర్ తారురోడ్డు పనులు వీలైనంత తొందరగా ప్రారంభించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు. మండలంలోని బల్వంతాపూర్‌లోని రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు పడి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, బుధవారం బల్వంతాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. గ్రామానికి మంజూరైన తారు రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని రోడ్డు, భవనాల శాఖ డీఈఈ ఫోన్ మాట్లాడారు. వారం రోజుల్లో తారు రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

ఇటీవల వర్షాలకు తక్కళ్లపల్లిలోని లస్మికుంట చెరువు నుంచి వచ్చిన వరదలతో రోడ్డు కొట్టుపోయిన విషయాన్ని గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు వివరించగా, తక్షణమే అధికారులు రోడ్డు మరమ్మతు పనులకు అంచనాలు రూపొందించాలని ఫోన్‌లో ఆదేశించారు. కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నక్క అనిల్, మ్యాక లక్ష్మణ్, ముత్యాల నర్సింహారెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొండగట్టు: కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కంకణాల శ్రీకాంత్ ఇటీవల దోహకతర్ దేశంలో గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం పరామర్శించి,10వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. మృత దేహాన్ని త్వరగా స్వగ్రామానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



రోడ్డు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం, నాయకులు

సంక్షిప్త వార్తలు

రోడ్డు మరమ్మతుల కోసం వినతి

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట-ఆత్మకూర్ రోడ్డు అధ్వాన్నంగా ఉందని, మరమ్మతులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహన

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ఎస్‌కే మేనేజర్ సంతోష్ ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గ, అధ్యాపకులు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్‌లో పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం ఉండకుండా చూడాలని, ఇంట్లో కొబ్బరి చిప్పలు, టైర్లు, పాత సామాన్లు ఉంచుకోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, కార్యదర్శి నవీన్, జీపీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానం

ఇబ్రహీంపట్నం : మండలంలోని ఎర్దండిలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నిధులు రూ. 7.50లక్షలు మంజూరు కాగా, ఈ నిధులతో పనులు చేపట్టేందుకు గాను తీర్మాణించి, ఆమోదించారు. సమావేశంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, కారొబార్ రత్నం, గ్రామస్థులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని వినతి

మల్యాల: మండల కేంద్రంలోని తూర్పువాడలో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు బుధవారం విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నిత్యం విద్యుత్ అంతరాయం కలుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

జీవన్‌రెడ్డికే మూటపల్లి గ్రామస్తుల మద్దతు

రాయికల్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ నామినేటెడ్ పోస్టుల్లో ఆదిపత్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తూ బుధవారం గ్రామానికి చెందిన నాయకులు మూకుమ్మడిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తామని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి బదిలీ రద్దు

కథలాపూర్: కథలాపూర్ మండల వ్యవసాయ అధికారి యోగితా బదిలీ రద్దు కావడంతో మళ్లీ కథలాపూర్‌లోనే బాధ్యతలు తీసుకున్నారు. 15 రోజుల క్రితం జరిగిన బదిలీల్లో యోగితా జగిత్యాలలో మట్టి నమూనాల సేకరణ విభాగం ఏవోగా బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఆమె సెలవుల్లో ఉన్నారు. తన బదిలీ రద్దయిందని, కథలాపూర్ ఏవోగా బాధ్యతలు తీసుకున్నట్లు యోగితా బుధవారం తెలిపారు.

బీడీ కార్మికుల స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ధర్మపురి : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివే బీడీ కార్మికుల పిల్లలు స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తులను చేసుకోవాలని బీడీ కార్మిక, సంచార దవాఖాన మెడికల్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ధర్మపురిలోని ఓ బీడీ కంపెనీ కార్యాలయంలో బుధవారం ప్యాకర్స్‌తో స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. 1 నుంచి 10వ, తరగతి చదివే విద్యార్థులు ఈనెల 30 లోగా, ఇంటర్, డిగ్రీ, ఆపై చదివే విద్యార్థులు అక్టోబర్ 31లోగా నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్.ఎస్.పీ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ 0120-6619540 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలకు కుట్టుమిషన్ వితరణ

మెట్‌పల్లి: పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టు మిషన్‌ను వితరణ చేశారు. అలాగే బాలే అశ్విని అనే యువతికి స్వయం ఉపాధి కల్పించడానికి కుట్టు మిషన్‌ను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, మహాజన్ నర్సింహులు పాల్గొన్నారు.